పెన్షన్ ప్లీజ్

వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం వేలాది మంది ఎదురుచూపు





జీవనం దుర్భరం

ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు బండారు సత్యవతి. వయసు 67. ఊరు పెంటపాడు మండలం దర్శిపర్రు. రెండేళ్ల క్రితం ఆమె భర్త వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చనిపోయాడు. ఆమె వెనుక కనిపిస్తున్న సిమెంట్ సంచుల దేరా కిందే ఒంటరి నివాసం. ఆమె సరిగా మాట్లాడలేదు. వినబడదు. దుర్భర జీవితం. భర్త ఉన్నంత కాలం అతనికి వచ్చే పింఛన్‌తోనే ఇద్దరూ జీవనం సాగించేవారు. అతను చనిపోయిన తర్వాత ఈమెకు పింఛన్ ఏదీ రావడం లేదు. ఎప్పుడు పడిపోతుందో కూడా తెలియని ఆ దేరాలో దిక్కుతోచని స్థితిలో కాలం వెళ్లదీస్తోంది. ఒక్కోరోజు కనీసం తినేందుకు తిండి కూడా ఉండదని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. మధ్యాహ్నం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వారిని బతిమాలి కాస్త భోజనం తెచ్చుకుని తింటుంది. రాత్రి సమయంలో ఎవరైనా పెడితే తింటుంది. లేకుంటే అదీ లేదు. ఈమె పరిస్థితి తెలిసిన వారంతా.. అసలు పెన్షన్ ఇవ్వాల్సింది ఇలాంటి వారికే కదా..! అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆమెకు సాయం చేసి పుణ్యం కట్టుకోవాలని చుట్టుపక్కల వారు ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలిపారు.

వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ల కోసం వేలాది మంది అర్హులు నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. వయోభారం కారణంగా పనులు చేసుకోలేక, చేతిలో డబ్బులు లేక వారి జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది నుంచి కొత్త పెన్షన్‌లు అందించడం నిలిపివేశారు. అంటే సుమారు 19 నెలల నుంచి అర్హత సాధించిన వారు ఎవరూ పెన్షన్ అందుకోలేక పోతున్నారు. ఈ కాలంలో ఎందరో మహిళలు తమ భర్తలను పోగొట్టుకుని వితంతు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. మరెందరో వృద్ధాప్యంలోకి ప్రవేశించారు.

భీమవరం రూరల్/ పెంటపాడు/ నరసాపురం/ తణుకు/ ఆచంట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):

తప్పని ఎదురుచూపులు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పెన్షన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం విధి విధానాలలోకి ఇంకా వెళ్లలేదు. పాత పెన్షన్‌లలోనే అనర్హులు ఉన్నారనే ఆలోచనతో వాటి తొలగింపుపై దృష్టి పెట్టింది. ముందుగా అనారోగ్యంతో మంచం పట్టిన పెన్షన్‌దారుల్లో అర్హులెవరు అనే అంశంపై పరిశీలన చేపట్టింది. జనవరిలో 1500 మందిని పరిశీలించి నివేదిక తయారు చేసింది. ఈ నెల 3వ తేదీ నుంచి జిల్లాలోని 27,590 మంది వికలాంగుల్లో అర్హులైన పింఛన్‌దారులు ఎవరో పరిశీలన చేపట్టింది. ఇది ఆగస్టు వరకు కొనసాగే అవకాశం వుంది. తదుపరి వృద్ధులు, వితంతువుల పెన్షన్‌దారుల పరిశీలన ఉంటుందా ? లేదా ? అనే సమాచారం ప్రస్తుతానికి లేదు. అసలు అర్హులైన వారికి పింఛన్‌లు ఎప్పుడు అందజేస్తారని వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే 2023 జూలై నుంచి డిసెంబరు వరకు పింఛన్‌ల కోసం రెండు వేల వరకు దరఖాస్తులు జిల్లాలోని సచివాలయాల్లో పెండింగ్‌లో వున్నాయి. తర్వాత ఎన్నికల కోడ్ కారణంగా సైట్‌ను క్లోజ్ చేసేశారు. అప్పటి నుంచి దరఖాస్తులు తీసుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భర్త చనిపోయిన వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే ఇది డిసెంబరు నుంచి మాత్రమే పరిగణనలోకి తీసుకుంది. ఈ కారణంగా 16 నెలల నుంచి భర్తను కోల్పోయిన వారికి మాత్రం పింఛన్లు అందడం లేదు.

భర్త చనిపోవడంతో ఆగిన పింఛన్లు.. కుటుంబం గడవక వితంతువుల ఆవేదన

19 నెలలుగా ఓపెన్ కాని సైట్.. దరఖాస్తులు తీసుకోని అధికారులు

ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి వున్న దరఖాస్తుదారులు

పెన్షన్ పెరగడంతో..

కూటమి ప్రభుత్వం వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.3 వేల నుంచి రూ. 4 వేలు చేయడం వారికి ఎంతో మేలు చేకూర్చింది. ఈ మొత్తంతోనే వారు జీవనం సాగిస్తున్నాయి. ఖర్చులు పెరిగిపోవడంతో వైద్యం ఖరీదు కావడం ఇదే ఆసరాగా మారింది. అర్హులకు చేతిలో సొమ్ములు లేక బయట వ్యక్తుల వద్ద చేతులు చాపాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రతి నెలా రెండు లక్షల 27 వేల 86 మందికి పింఛన్ల కింద రూ.96 కోట్ల 71 లక్షలు అందజేస్తున్నారు.

గైడ్‌లైన్స్ రావాలి : డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్

కొత్త పెన్షన్‌లకు దరఖాస్తు తీసుకునే విధానంపై ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాలేదు. ప్రస్తుతం అనారోగ్యంతో మంచం పట్టిన వారు, వికలాంగుల్లో అనర్హులు ఎవరైనా ఉన్నారా ? అని పరిశీలన చేస్తున్నాం. ఈ వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. తమకు పింఛన్లు ఇప్పించాలని చాలా మంది ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా స్పందనలోను దరఖాస్తులు వస్తున్నాయి. అయితే ప్రభుత్వం నుంచి తగిన ఆదేశాలు వచ్చిన తర్వాతే వీటిపై నిర్ణయం తీసుకుంటాం.

నరసాపురంలో 138 మంది..

నరసాపురం పట్టణ పరిధిలో వింతంతు పింఛన్ల కోసం 138 ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో జనవరి, ఆగస్టు నెలల్లో కొత్త పించన్లు మంజూరు చేసేవారు. దీనిలో భాగంగా 2023 నవంబరులో జాబితాను సిద్ధం చేసి డిసెంబరుకు అందించారు. అయితే 300 మందిని ఎంపిక చేసి 138 మందిని పెండింగ్ పెట్టారు. ఎన్నికల కోడ్ రావడం, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అప్పటినుంచి లబ్ధిదారులు పింఛన్ అందుకోలేని పరిస్థితి ఏర్పడింది.

దరఖాస్తు చేసి చాలా కాలమైంది



నా వయసు 67 ఏళ్లు. ఏడాదిన్నర క్రితం భర్త చనిపోయాడు. అప్పటి వరకు ఆయనకు వృద్ధాప్య పింఛన్ వచ్చేది. అది కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేది. వింతంతు పెన్షన్ కోసం సచివాలయంలో దరఖాస్తు చేసి ఏడాదిన్నర గడిచింది. ఇప్పటి వరకు రాలేదు. అధికారులను చాలాసార్లు అడిగాను. వచ్చేస్తాదనిచెబుతు న్నారు. కాని, ఇప్పటి వరకు రాలేదు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా అని అడిగా. అవసరం లేదన్నారు. పెన్షన్ వస్తే సహకారంగా ఉంటుంది.

- కె.మాణిక్యాంబ, భీమవరం

పింఛన్ సొమ్మే ఆసరా..



నా వయసు 76 ఏళ్లు. నా భర్త కృష్ణ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. ఆయనకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వచ్చేది. నాకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశాను. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఈ పింఛన్ సొమ్మే నాకు ఆసరాగా ఉంటుంది. ఎప్పుడు ఇస్తారా అని ఎదురు చూస్తున్నా.

- పీత ముత్యాలమ్మ, తణుకు

పింఛన్ ఇప్పించండి



నా భర్తకు వృద్ధాప్య పెన్షన్ వచ్చేది. ఆయన గత ప్రభుత్వ హయాంలో మృతి చెందారు. వృద్ధాప్య పింఛన్‌కంటే వితంతు పింఛన్ వస్తుందని దరఖాస్తు చేశా. ఇప్పటికి 18 నెలలు గడిచింది. నేటికి పింఛన్ రాలేదు. కనీసం నా భర్త పింఛన్ నా పేరుకు మార్చలేదు. ఈ వయస్సులో బయట పనులకు వెళ్లలేక ఇళ్లల్లో పని చేసుకుంటున్నా. ఆ వచ్చే వెయ్యి రూపాయ లు నా మందులకు సరిపోవడం లేదు. కూతురు, కొడుకులపై ఆధారపడాల్సి వస్తోంది. అధికారులు మాత్రం ఈ పేరు జాబితాలో ఉందని, త్వరలో వస్తుందని చెబుతున్నారు. కానీ నేటికి అందని పరిస్థితి.

- సత్తివాడ లక్ష్మి, గంటాలమ్మ గుడి, నరసాపురం

సైట్ ఓపెన్ కావడం లేదంటున్నారు



నా వయసు 50 ఏళ్లు. నా భర్త చాలా కాలం క్రితం చనిపోయారు. వింతంతు పింఛన్ కోసం దరఖాస్తు చేశాను. అధికారుల చుట్టూ తిరుగుతున్నా. వారేమే సైట్ ఓపెన్ కావడం లేదు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పింఛన్ ఇస్తామని చెబుతున్నారు.

- చీపురుపల్లి సుజాత, తణుకు

73 ఏళ్లు.. అయినా పింఛన్ లేదు



నాకు ఇప్పటి వరకు పింఛన్ లేదు. గత ప్రభుత్వం లోనే రెండేళ్ల క్రితం వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తు చేశా. అప్పట్లోనే నా భార్య డెత్ సర్టిఫికెట్ తీసుకొచ్చి రేషన్ కార్డులో వున్న నా భార్య పేరును తొలగించా. నా వయస్సు 73 ఏళ్లు. ఆధార్‌లో 63 ఏళ్ల అని వుంది. కూటమి ప్రభుత్వంలోనైనా పింఛన్ వస్తుందని ఎదురుచూస్తున్నా.

- షేక్ ఇస్మాయేల్‌జాని, ఆచంట



డ్రోన్ పైలట్ శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

డ్రోన్ల వినియోగం లాభసాటి

జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : వరిసాగులో డ్రోన్ల వినియోగం లాభదాయకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం తుందుర్రులో వరి పంటకు సోకిన అగ్గితెగులు నివారణకు ట్రైసోక్లోజోల్ 75 శాతం డ్రోన్ ద్వారా వెదజల్లే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. డ్రోన్ ఆపరేటర్ మల్లుల శ్రీనివాసరావుతో మాట్లాడుతూ ఎంత వరకు చదువుకున్నారు, డ్రోన్ ఖరీదు ఎంత, రోజుకి ఎన్ని ఎకరాలు స్ప్రే చేయవచ్చు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీర్ చదువుకున్నానని, వ్యవసాయం మీద మక్కువతో వరిసాగుతోపాటు డ్రోన్ ఆపరేటింగ్ కూడా చేస్తున్నానని తెలిపారు. ఒక ఎకరాకు మందును స్ప్రే చేసేందుకు రూ. 400 చార్జి చేస్తామని, ఏడాదిలో సుమారు మూడు వేల ఎకరాలకు స్ప్రే చేస్తానని, పైలట్, కో-పైలట్ జీతం, తదితర ఖర్చులు పోను రూ. 6 నుంచి రూ. 8 లక్షల వరకు సంపదిస్తానన్నారు. చాలా మందికి మీరు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, మరింత మందికి మీ ద్వారా డ్రోన్‌లు సప్లై చేయడానికి శిక్షణ ఇవ్వాలని కోరారు.

'రైతు రిజిస్ట్రీ'ని సద్వినియోగం చేసుకోవాలి

తుందుర్రులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను కలెక్టర్ నాగరాణి పరిశీలించారు. కలెక్టర్ సమక్షంలో వ్యవసాయ విస్తరణాధికారి బి.దేవి స్వరూప రైతులను వివరాలు అడిగి చేస్తున్న రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించి సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 1.15 లక్షల రైతులకు రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు సుమారు 75 వేల మందికి గుర్తింపు సంఖ్యను అందించారన్నారు. ఆర్డీవో కె. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, డీఆర్‌సీ ఈవో జి. బలనాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పావుగంట ముందే గేట్లు క్లోజ్

- నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు
- ఉదయం పది నుంచి 12.30 గంటల వరకు
- మధ్యాహ్నం మూడు నుంచి ఐదున్నర వరకు
- ఏలూరు పరిసరాల్లో ఆరు పరీక్షా కేంద్రాలు.. 4,415 మంది అభ్యర్థులు

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఏలూరు, పరిసర ప్రాంతాల్లోని ఆరు కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయి. 4,415 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష ప్రారంభ సమయానికి పావు గంట ముందుగానే ప్రధాన గేట్లను మూసివేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. గంటన్నర ముందుగానే అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. శాంతి భద్రతల్లో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద బీసీఆర్‌పీసీ సెక్షన్ 163ని అమల్లోకి తెచ్చారు. పరీక్ష నిర్వహణపై సామాజిక మాధ్యమాల్లో పలు ప్రచారాలు వైరల్ కాగా, ముందుగా నిర్దేశించిన షెడ్యూలు ప్రకారమే ఆదివారం గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు యథాతథంగా జరుగుతాయని ఏపీపీఎస్సీ ఉన్నతాధికారులు శనివారం రాత్రి ప్రకటించడంతో సందిగ్ధతకు తెరపడింది. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ బస్సుల రాకపోకల సమయాలను రీషెడ్యూల్ చేయగా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. పరీక్షలు శాంతియుతంగా ముగిసేందుకు ప్రతీ కేంద్రానికి వివిధ శాఖల జిల్లా అధికారులను లైజన్ ఆఫీసర్లుగా నియమించారు. పరీక్షార్థుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో 99122 44293, 80085 39786 నంబర్లతో హెల్ప్‌లైన్ కేంద్రం ఇప్పటికే పనిచేస్తోంది.

ఏలూరులో పరీక్షా కేంద్రాలు

- వట్లూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల
- సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల
- సీఆర్ఆర్ మహిళా కళాశాల
- కొత్త బస్టాండ్ వద్ద సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల
- ప్రభుత్వాసుపత్రి ఎదురుగా సెయింట్ థెరిస్సా బాలికల జూనియర్ కళాశాల
- దుగ్గిరాల పరిధిలోని ఏలూరు ఇంజనీరింగ్ కళాశాల



సీసీ కెమెరా నిఘాలో సిద్ధమైన సీఆర్‌రెడ్డి డిగ్రీ కాలేజీ

చెత్తపన్ను పూర్తిగా రద్దు

భీమవరంటౌన్, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ పాలనలో పట్టణాల్లో చెత్త సేకరణకు విధించిన చెత్త పన్నును ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. గత ప్రభుత్వం ఈ పన్ను విధానాన్ని 2021 నవంబరు నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. నెలకు ధరను నిర్ణయించి వసూళ్ల చేయాలని సంకల్పించింది. అంతే కాకుండా చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను పన్ను ద్వారా వచ్చే సొమ్ముతో చెల్లించే విధంగా నిర్ణయించారు. ఈ విధానాన్ని అప్పట్లో ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. పన్ను వసూళ్ల విషయంలో సచివాలయ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే చెత్తపన్ను రద్దుచేస్తామని ఇచ్చిన హామీ మేరకు మునిసిపాల్టీల్లో చెత్త పన్ను వసూళ్ల నిలిపి వేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు 2024 డిసెంబరు 31న పన్ను రద్దుచేస్తున్నట్టు పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు అందించింది. మునిసిపల్ చట్టసవరణను శాసనసభ ఆమోదం తెలపడంతో గవర్నర్ అనుమతితో గెజిట్ విడుదలైంది.

ట్రాఫిక్ రూల్స్ మీరితే అంతే

మార్చి ఒకటి నుంచి చట్టం కఠినతరం

ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, కేసులు



తాడేపల్లిగూడెంలో హెల్మెట్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ కొండలరావు (ఫైల్)

ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే ప్రాణాలు పోతున్నాయని అవగాహన కార్యక్రమాలు, హెల్మెట్ ధరించాలని పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. కొన్ని సందర్భాల్లో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ లేనివారితో రోడ్డుపక్కనే వ్యాపారులతో హెల్మెట్ షాపులు పెట్టించి మరీ హెల్మెట్ లేకుండా వాహనాలు కదిలేది లేదంటూ నిర్బంధించారు. పిల్లలతో గులాబీ పువ్వులు అందించారు. యమధర్మరాజు వేషంలో పోలీసులే రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు స్కిట్‌ల రూపంలో అవగాహన కల్పించారు. ఇదంతా గతం. ఈసారి హైకోర్టు ఆదేశాలతో పోలీసులు మోటారువాహన చట్టం కఠినంగా అమలు చేయాలని సంకల్పించారు. మార్చి ఒకటి నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లేకపోతే భారీగా జరిమానాలతోపాటు కేసులు ఎదుర్కోవాల్సిందే అంటున్నారు.

- తాడేపల్లిగూడెం రూరల్ (ఆంధ్రజ్యోతి) :

ఇష్టారాజ్యంగా కుదరదు..

ఇకపై ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతామంటే కుదరదు. హెల్మెట్ తప్పనిసరి. ఆపై అన్ని రకాల ధ్రువపత్రాలు ఉండాలి. లేదంటే భారీగా జరిమానాలు చెల్లించక తప్పదు. ఇటు రవాణాశాఖ, పోలిస్ శాఖ నిబంధనలు అమలు చేసి అతిక్రమించిన వారిపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమయ్యారు. దీనికోసం పోలీస్ శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తయారు చేసింది. ప్రతీ వాహనదారుడి వివరాలు అందుల్లో నిక్షిప్తం చేశారు. గతంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారు, చలానాలు చెల్లించనివారి వివరాలు అందుబాటులోకి వస్తాయి. తదనుగుణంగా జరిమానాలు వేస్తారు.

జరిమానాలు ఇలా..

హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఇప్పటివరకు రూ.135 జరిమానా, ఇక నుంచి రూ.1000 కట్టాల్సిందే. వెనుక కూర్చున్నవారు హెల్మెట్ ధరించకపోయినా రూ.1000 జరిమానా ఉంటుంది. వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోతే రూ.1000, ఏ నిబంధన అతిక్ర మించి రెండోసారి దొరికినా రూ.2 వేలు అపరాధరుసుం కట్టాల్సిందే. భారీ సైలెన్సర్, హారన్స్‌తో సౌండ్ పొల్యూషన్‌కు పాల్పడితే రూ.2 వేలు, రెండో సారి అదేనిబంధన ఉల్లంఘిస్తే రూ.4వేలు జరిమానా ఉంటుంది. పరిమితికి మించి బైక్‌పై మనుషులను ఎక్కించుకుంటే మనిషికి రూ.200 చొప్పున జరిమానా విధిస్తారు. మైనర్లు వాహనం నడిపితే రూ.1000, నిషేదం ఉన్న ప్రాంతాల్లో పార్కింగ్ చేస్తే రూ.1500 అపరాధ రుసుం. బైక్ రేసుల్లో పాల్గొంటే రూ.5వేలు రెండోసారి అదే తప్పు చేస్తే రూ.10వేలు జరిమానా ఉంటుంది. లైసెన్స్‌లేకుండా బైక్ నడిపితే రూ.10 వేలు జరిమానా కట్టాల్సిందే. వీటితో పాటు విధుల్లో ఉన్న పోలీసులు, రవాణా సిబ్బందితో వాగ్వాదానికి దిగితే కేసు నమోదు చేస్తారు. ఆ కేసులు విధించిన జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుంది.

ప్రజల్లో మార్పుకోసమే..



ఎక్కువ రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయి. వాహన చోదకుల్లో మార్పు తెచ్చేందుకు ఈ చట్టాన్ని అమలు చేసేందుకు కోర్టు ఆదేశాలతో సిద్ధమ య్యాం. మార్చి ఒకటి నుంచి వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నింబంధనలు పాటించాల్సిందే, అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

- ఎ.సుబ్రహ్మణ్యం
పట్టణ సీఐ, తాడేపల్లిగూడెం



ఎలుకా.. ఎంత పనిచేశావ్..!

దాళ్వా సాగుపై మూషిక దాడి

6



పండుగ ఆశలు..

శివరాత్రికి కొబ్బరికి డిమాండ్

రైతుల నుంచి భారీగా కొనుగోళ్లు

పెరిగిన కొబ్బరికాయ ధర

నష్టాల నుంచి బయట పడతామని ఎదురు చూస్తున్న రైతులు

పెదవేగి, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి) : శివరాత్రి వస్తున్నది. భక్తులు గుళ్ళు, గోపురాలకు వెళ్తారు. గుడికెళ్లే ప్రతిఒక్కరూ కొబ్బరికాయ కొట్టి కోర్కెలు తీర్చాలని భగవంతుని ప్రార్థిస్తారు. నాలుగేళ్లుగా కొబ్బరికి గిట్టుబాటు ధర లేక అల్లాడిన రైతులకు రెండునెలలుగా పెరుగుతూ వచ్చిన ధరతో ఊరట చెందుతున్నారు. కొబ్బరికాయ ధర పండుగ సమయంలో ఎక్కువగా ఉంటుందని రైతులు, వ్యాపారులు చెప్తున్నారు. ప్రధానంగా మహాశివరాత్రికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందనే నమ్మకంతో వ్యాపారులు రైతుల నుంచి భారీగా కొబ్బరికాయలు కొనుగోలు చేస్తున్నారు. వారం రోజులుగా కాయలు ఒలిచే కూలీలు తీరిక లేకుండా పనిచేస్తున్నారు. శివరాత్రి సమీపిస్తుండడంతో ఎగుమతులు ఊపందుకున్నాయి. ధర కూడా ఆశించిన స్థాయిలో నిలకడగా పెరుగుతూ వస్తుండడంతో రైతులు లాభాలపై నమ్మకంతో ఉన్నారు. మెట్టప్రాంతంలో ఉద్యాన పంటల్లో కొబ్బరి ప్రధానపంటగా రైతులు సాగు చేస్తున్నారు. నాలుగేళ్లుగా ఒడిదుడుకులతో సాగిన కొబ్బరి ధర ఈ ఏడాది తొలినుంచి పెరుగుతూ వచ్చింది. ఏడాది కిందట రూ.5 లకు కూడా కొనే వ్యాపారి లేక రైతులు విలవిల్లాడారు. కాగా రెండు నెలలుగా ధరలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. రైతు వద్ద కాయ రూ.8 నుంచి 10 వరకు కొంటున్నారు.

- **చెట్లకు ధర పెరిగింది**



గతేడాది కొబ్బరికి గిట్టుబాటుధర లేక చెట్టును రూ.600లకు ఇవ్వాల్సి వచ్చింది. అదే మంటే కొబ్బరి కాయలకు ధర లేదు. ఆ ధరకు ఇస్తే తీసుకుంటాం. అంటూ వ్యాపా రులు తేల్చిచెప్పడంతో తప్పనిసరి పరిస్థితిలో వాళ్ళడిగిన ధరకే ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఏడాది డిమాండ్ పెరగడంతో చెట్ల ధరకు రెక్కలు వచ్చాయి. దీంతో ఒక్కో కొబ్బరి చెట్టు కాపును బట్టి రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు ధర వచ్చింది. ధర ఇలా ఉంటే రైతులకు గిట్టుబాటుగా ఉంటుంది.

- షేక్ హుస్సేన్, రైతు, లక్ష్మీపురం

- **రూ.15 ఉంటేనే గిట్టుబాటు**



పెరిగిన పెట్టుబడి నేపథ్యంలో ఒక్కో కొబ్బరికాయకు కనీసం రూ.15 వస్తే లాభాలు వచ్చినట్లే. శివరాత్రికి కొబ్బరి కాయలకు డిమాండ్ పెరుగుతుంది. ఈ ఏడాది సీజను ఆశాజనకంగా ప్రారంభమైంది. ఐదేళ్ల గరిష్టానికి కొబ్బరి ధర వస్తుందనే ఆశతో ఉన్నాం. మూడేళ్ళుగా ధర లభించక అవస్థలు పడ్డాం. గతంలో పది రూపాయలు మించి ధర పలకలేదు. నష్టాల నుంచి ఈ ఏడాది బయట పడతామనే ఆశ ఉంది.

- మేకా గంగాధరరావు, కొబ్బరి వ్యాపారి, లక్ష్మీపురం, పెదవేగి మండలం

- **ధరల స్థిరీకరణ వర్తింపజేయాలి**



కొబ్బరి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి పథకాన్ని వర్తింపచేయాలి. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలి. కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉప ఉత్పత్తుల తయారీకి చర్యలు తీసుకుంటే కొబ్బరికి మంచిరోజులు వచ్చినట్లే. యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి.

- కె.శ్రీనివాస్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్

దాళ్వా రైతులకు చిట్టెలుకలు సవాల్ విసురుతున్నాయి. వీటి నుంచి పంటలను రక్షించుకునేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పంట ధ్వంసం కావడంతో ఎలుకా ఎంత పనిచేశావ్..! అంటూ గగ్గోలు పెడుతున్నారు. పంట నాశనం అయిన తర్వాత ఎలుకల నిర్మూలనకు ప్రభుత్వం మందు సరఫరా చేయడంపై వారు పెదవి విరుస్తున్నారు.



ఎలుకా.. ఎంత పనిచేశావ్..!

దాళ్వా సాగుపై మూషిక దాడి

ఎకరానికి రెండు బస్తాల వరి దుబ్బులు ధ్వంసం

పశ్చిమలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నాశనం

రైతుల ఆదాయానికి కోట్లలో నష్టం

నష్టం జరిగాక మందు పంపిణీపై రైతుల పెదవి విరుపు

భీమవరం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): నాట్లు దశ నుంచే పంట పండే వరకు వరి దుబ్బులను వారు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. ప్రతి దుబ్బు బాగుంటేనే అనుకున్న దిగుబడి వచ్చేది. అలాంటి దుబ్బులను ఎలుకలు కొరికి ముక్కలు చేస్తున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల పంటను నష్టపోతున్నారు. వీటి నివారణకు రైతులు ఏటా విఫలమవుతూనే ఉన్నారు. ఈ ఏడాది దాళ్వాలోను ఎలుకలు తమ ప్రతాపాన్ని చూపాయి. పశ్చిమ గోదావరిలో రెండు లక్షల 25 వేల ఎకరాల్లో దాళ్వా సాగు సాగింది. వీటిలో లక్ష ఎకరాల వరకు పొట్ట ఈనిక దశలో ఉంది. మిగిలిన లక్షా 25 వేల ఎకరాల సాగు చిరు పొట్ట దశలో ఉంది. ముందస్తు సాగుపై ఇప్పటికే ఎలుకల ప్రభావం బాగా పడింది. వెనుకస్తు సాగులోను అలాగే ఉందని రైతులు అంటున్నారు. దీంతో ఈ ఏడాది దాళ్వాలో ఎలుకల నష్టం వల్ల 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు దిగుబడి తగ్గనుంది. దీనివల్ల రైతన్నలకు రూ.350 కోట్ల వరకు ఆదాయానికి గండి పడుతుంది.



భీమవరం మండలం గునుపూడిలో ఎలుకలు పాడిచేసిన చేను

రైతుల ప్రయత్నాలు ఫలించలేదు

దాళ్వా సాగులో ఎలుకల నివారణకు రైతులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నాట్లు వేసిన పది రోజుల తర్వాత నుంచి ఎలుకల నివారణా చర్యలు చేపట్టారు. గుళికలు ఉడకవేసిన వడ్లు పెట్టడం, ఎలుకలు పట్టే బుట్టలు వేయించడం, కుండ పొగతో చంపడం వంటివి చేశారు. అయినా ఎలుకలు నష్టం చేసేశాయి. ఎకరానికి రెండు బస్తాలకు పైబడి పండే వరిని పాడు చేశాయి.

ఎలుకకు రూ.125

ఎలుకలు పట్టే వారి సంఖ్య ఈ ఏడాది తగ్గిపోయింది. వారిలో ఎక్కువ మంది చేపలు పట్టుకోవడానికి వెళ్లిపోతున్నారు. అక్కడే వారికి ఎక్కువ ఆదాయం వస్తోంది. దీంతో ఎలుకలు పట్టే విధానంలో తక్కువ మంది ఉన్నారు. ఈ దాళ్వా పంటలో ఎలుక ఒక్కింటికి రూ.125 చేసేశారు. దీంతో రైతుకు వేల రూపాయలు ఎలుకలు పట్టడానికి అవుతోంది. ఈ మధ్యన ఎలుకకు రూ.125గా చేశారు. దీంతో రైతులలో ఎలుకలు పట్టించడం భయంగా మారింది. అయినా తప్పడం లేదు. అలా పట్టించినా నష్టం చేసేశాయి.

అంతా అయ్యాక మందు పంపిణీ

వ్యవసాయ శాఖ నష్టం జరిగాక మందు పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది అలాగే చేశారు. ఈ నెల 20న ఎలుకల మందు జిల్లా వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ శాఖ అందించింది. అయితే వరిచేలు చాలా ప్రాంతాల్లో ఈనిక దశకు వచ్చేశాయి. వరి చేలను ఎలుకలు ఎంత పాడు చేయాలో అంతా చేసేశాయి. దీంతో వ్యవసాయ శాఖ ఇచ్చిన ఎలుకల నివారణ మందు ఇప్పుడు ఉపయోగం లేదని రైతులు అంటున్నారు.

- **ఎకరానికి మూడు బస్తాల తగ్గుదల**



ఈ పంటలో ఎలుకలు బాగా నష్టం చేశాయి. ఎకరానికి మూడు బస్తాలు పంట తగ్గిపోయింది. ఎలుకలు పట్టేవారి సంఖ్య తగ్గిపోయింది. కావలసినప్పుడు వారు అందుబాటులో ఉండటం లేదు. నేను పది రోజుల నుంచి వారి కోసం ఎదురుచూశాను.

- ఎన్.కృష్ణ (గునుపూడి)

- **మూడుసార్లు పట్టించాను**



ఎలుకలు దాళ్వా చేనును పాడుచేశాయి. ఎలుకకు రూ. 100 ఇచ్చి మూడుసార్లు పట్టించాను. అయినా వరి చేను పాడు చేశాయి. ఇప్పుడు రూ.125 ఇస్తే ఎలుకలను పడతామంటున్నారు. తప్పనిసరి పరిస్థితులలో పట్టించాల్సి వస్తుంది. ఎలుకల వల్ల ఎకరానికి రెండు బస్తాలు నష్టం ఉంటుంది.

- పి.బాబ్జి, యనమదుర్రు

కవలల కనువిందు...

పెనుగొండ /తణుకు ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అబ్బాయో.. అమ్మాయో పుడితే ఆ కుటుంబం అంతా పండగ చేసుకుంటుంది.. అదే ఒకేసారి ఇద్దరు పుడితే ఇంకెంత ఆనందం.. కవలలు పుట్టడం చాలా అరుదు.. అలా పుట్టిన వారు అదృష్టవంతులే.. శనివారం కవలల దినోత్సవం వివిధ పాఠశాలల్లో సందడిగా నిర్వహించారు.. తణుకు మాంటిస్సోరి స్కూలులో జరిగిన కార్యక్రమంలో డైరెక్టరు అనపర్తి ప్రకాశరావు మాట్లాడుతూ తమ స్కూలులో 29 మంది కవలలు ఉన్నారన్నారు. వారికి బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. పెనుగొండ భాష్యం పాఠశాలలో ఎనిమిది మంది కవలలకు ప్రిన్సిపాల్ అప్పారావు చిరు కానుకలను అందించారు. ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.



పెనుగొండ భాష్యం స్కూల్‌లో కవలలు



↑ తణుకు మాంటిస్సోరి స్కూల్‌లో కవల విద్యార్థులతో డైరెక్టర్



నారసింహక్షేత్రంలో గణపతి హోమం

నేడు అంకురార్పణ.. ధ్వజారోహణ

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): సుందరగిరిపై శ్రీలక్ష్మీనారసింహుని ఆలయంలో శనివారం సైతం వేదమంత్రోచ్చరణల నడుమ మహాగణపతి లక్షమోదక హోమాన్ని పండితులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించనున్న అతిరుద్రప్రయోగ సహిత సుదర్శన నృశింహమహాయజ్ఞం ప్రారంభానికి ముందు ఈహోమాన్ని జరుపుతారు. ఈక్రమంలో శనివారం ఉదయం ఆలయ యాగశాలలో మహాగణపతి లక్షమోదక హోమాన్ని వేదపండితులు, రుత్వికులు వేదమంత్రోచ్చరణల నడుమ నేత్రపర్వంగా జరిపారు. నరసింహ ఉపాసకులు కొచ్చర్లకోట నరసింహ గురూజీ ఆధ్వర్యంలో సీవీ కుటుంబరావు పర్యవేక్షణలో ఈ యాగాన్ని జరిపారు. ముందుగా ఆలయ యాగశాలలో ఉన్న హోమగుండం వద్ద పండితులు మంత్రోచ్చణలు చేస్తూ వివిధ దినుసులను వినియోగిస్తూ క్రతువును నిర్వహించారు. ఈక్రమంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అంకురార్పణ, ధ్వజారోహణ, కలశస్థాపన కార్యక్రమాన్ని జరుపుతామని భక్తులు తరలిరావాలని నరసింహగురూజీ కోరారు.



శ్రీవారికి భక్తుల తాకిడి

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. దాదాపు ఇరవై వేల మందికి పైబడి భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపు కున్నారు. పలువురు భక్తులు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారి ఉచిత దర్శనానికి దాదాపు రెండు గంటలపైబడి సమయం పట్టింది.

నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

26న రాత్రి లింగోద్భవకాల అభిషేకం, కల్యాణం

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): క్షేత్రపాలకుని ఆలయంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి.. వచ్చేనెల 1 వరకు జరగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు శివయ్యను పెండ్లి కుమారుడుగాను, గంగా, పార్వతి అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేయనున్నారు. ఆలయంలో చలువ పందిళ్లను నిర్మించారు. తాటియాకులు, మామిడి తోరణాలు, అరటిబోదెలతో సుందరీకరించారు. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.. 25 రాత్రి స్వామివారి గ్రామోత్సవం, 26న మహాశివరాత్రి పర్వదినాన విశేషకార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల అభిషేకం, తర్వాత స్వామి, అమ్మవారి కల్యాణం, అనంతరం గ్రామోత్సవం జరుగుతాయని తెలిపారు.



ద్వారకాతిరుమల శేషాచలంపై ఉన్న శివదేవుని ఆలయం (ఇన్‌సెట్‌లో)అలంకరణలో స్వామి వారు






విద్యుత్ కాంతుల్లో పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం.. పట్టిసీమ వద్ద నదిపై పంట్లతో ఏర్పాటు చేస్తున్న నడక మార్గం

పాలకొల్లు అర్బన్/పోలవరం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పంచారామ క్షేత్రం క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిళ్లు, షామియానాలను ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారి దర్శనానికి ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు. పలు సేవాసంస్థల సభ్యులు, వీహెచ్‌పీ, సత్యసాయి సమితి, శ్రీక్షీరా రామలింగేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు వలంటీర్లుగా సేవలు అందించనున్నారు. ఆలయ ఈవో ముత్యాల శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ వాసు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున 4గంటల నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. రాత్రి 8.35 గంటలకు జగజ్యోతి వెలిం‍చనున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో దగ్గులూరుకు చెందిన వరదా సోమేశ్వరరావు, మాణిక్యం దంపతులు నేసిన మల్లన్న పాగాను స్వామివారి ఆలయ శిఖరం నుంచి గాలిగోపురం వరకు మల్లన్న పాగాను అలంకరించనున్నారు. అనంతరం పట్టణానికి చెందిన మామిడి నాగ వెంకట సత్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులతో స్వామివారికి లక్ష పత్రి పూజ నిర్వహించనున్నారు.

వీరభద్రస్వామి వారి సంబరాలు: పట్టణంలో కొత్తపేటలో వీరభద్రస్వామి ఆలయంలోనూ, మఠం వీదిలోని వీరభద్రస్వామి ఆలయంలోనూ బుధవారం మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించి, రాత్రి భక్తులచే నిప్పుల గుండం తొక్కడం కార్యక్రమాన్ని జరిపేందుకు ఆలయాల కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

- పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను తహసీల్దారు సాయిరాజు శనివారం పరిశీలించారు. నదిపై నడకదారి కోసం పంట్ల ఏర్పాటు, టికెట్ కౌంటర్లు, చలువ పందిళ్లు, ఇసుక తిన్నెల్లో నడక మార్గం కోసం చేస్తున్న ఏర్పాట్లు తహసీల్దారు పరిశీలన చేశారు. నదికి ఇటువైపు నుంచి ఇసుక తిన్నెల్లోకి రాకపోకలు సాగించేందుకు నడకమార్గం కోసం నదిపై ఏర్పాటు చేస్తున్న పంట్ల వెల్డింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు, సీఐ బాల సురేష్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

25 నుంచి వీరంపాలెంలో ఉత్సవాలు



శివరాత్రి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వెంకట రమణ సిద్ధాంతి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలాత్రిపుర సుందరి పంచాయతన క్షేత్రంలో ఈనెల 25 నుంచి శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నట్టు ఆలయ వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకట రమణ సిద్ధాంతి తెలిపారు. స్థానిక వీరంపాలెం క్షేత్రంలో శనివారం ఆయన శివరాత్రి ఉత్సవాల కార్యక్రమాలను విలేకర్లకు తెలిపారు. ఈనెల 25న కళశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభిస్తారని 27న పూర్ణాహుతితో ముగుస్తాయన్నారు. 26న మహా శివరాత్రి ఉదయం 5 గంటల నుంచి స్ఫటిక లింగ దర్శనం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు క్యూలైన్‌లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించామని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శశికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



అనూహ్యం నాటికలో సన్నివేశం

సందేశాత్మకంగా నాటికలు

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి):సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సమాజంలోని వాస్తవ పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రతిబింబాలే నాటికలు అని సినీ విజ్ఞాన విశారద ఎస్.వి రామారావు, యువ కళావాహిని అధ్య క్షుడు లంకా లక్ష్మీనారాయణ అన్నారు. వైఎంహెచ్ఏ ప్రాంగణంలో గరికపాటి ఆర్ట్సథియేటర్ 274వ కార్యక్రమంలో భాగంగా నాటకో త్సవాలు కళాప్రియులను ఆకట్టుకున్నాయి. రెండురోజుల పాటు జరిగే నాటకోత్సవాలను వారు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారం భించారు.

సందేశాన్నిచ్చిన అనూహ్య నాటిక

తల్లిదండ్రుల వారసత్వ సంపదను, కష్టార్జితాన్ని కన్నకొడు కులు హక్కుల పేరుతో, కుటిల నీతితో దక్కించుకోవాలని చూస్తున్నారని, కన్నబిడ్డలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరి స్తున్నారన్న ఇతివృత్తంతో ప్రదర్శించిన అనూహ్యం నాటిక ఆహుతులను ఆకట్టుకుంది. నటీనట సంక్షేమసమాఖ్య పాలకొల్లు ఆధ్వర్యంలో అనూహ్యం నాటిక సందేశాత్మకంగా సాగింది.

ఆకట్టుకున్న తరమెల్లి పోతున్నదో

తండ్రి సంపాదిస్తున్న ఆస్తిని పంచుకోవడానికి కొందరు జీవితాంతం శత్రువులుగా మారుతున్నారు. వారి ఇళ్లల్లో పండుగలు జరుగుతుంటే ఊరందరిని పిలుస్తారు. తోడబుట్టిన వారిని మాత్రం పిలవరు. మరణించిన ఆ మనిషి బ్రతికే ఉంటే అతని జన్మ గొప్పదనే కథాంశంతో రూపొందించిన 'తరమెల్లిపోతున్నదో' నాటిక సందేశాత్మకంగా సాగింది. కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శించారు.

నెట్‌బాల్‌లో జిల్లా బాలికల జట్టుకు ప్రథమ స్థానం



పోటీల్లో పాల్గొన్న స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ హైస్కూల్ బాల బాలికలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పాలకోడేరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16, 17 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలోని డాన్ బాస్కో హైస్కూల్‌లో జరిగిన 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ అండర్-19 బాలబాలికల నెట్ బాల్ పోటీల్లో పశ్చిమ గోదావరి జిల్లా బాలికల జట్టు విజేతగా నిలిచిందని, బాలుర జట్టు తృతీయ స్థానం గెలిచారని స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి.శ్రీదేవి తెలిపారు. స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులైన డి.జ్యోత్స్న నాగసాయి (8వ తరగతి), ఏ.పోషిత (9వ తరగతి) జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం గెలవడంలో, బాలుర జట్టు తృతీయ స్థానాన్ని సాధించగా ఆ బాలురు జిల్లా జట్టులో కె.లోకేష్ (9వ తరగతి), బి.రమేష్ (9వ తరగతి) విజయంలో కీలకపాత్ర వహించారని పాఠశాల పిడి ఎస్. విజయలక్ష్మి తెలిపారు. ఈ నెట్ బాల్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను, పీడీ విజయలక్ష్మిలను ప్రధానోపాధ్యాయురాలు బి.శ్రీదేవి అభినందించారు.



నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉయ్యాలవాడ వర్ధంతి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వద్ద శనివారం డాక్టర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్శిటి రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు నరసింహారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్‌వారిపై తొలినాళ్లలో తిరుగుబాటు చేసి తెలుగువారి పౌరుషాన్ని చూపిన యోధుడు నరసింహారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్శిటి అధికారులు డాక్టర్ ఎల్ నారం నాయుడు, డాక్టర్ బి.ప్రసన్న కుమార్, డాక్టర్ ఎస్ సూర్యకుమారి, డాక్టర్ కేటిఇ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇస్తామని నిలువు దోపిడీ
ఇద్దరి అరెస్టు

తణుకు రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): రహదారుల్లో ఒంటరిగా వున్న వ్యక్తులను బైక్‌లపై లిఫ్ట్ ఇస్తామని నమ్మబలికి వారిని నిర్మానుష ప్రదేశాలకు తీసుకెళ్లి మారణాయుధాలతో బెదిరించి నిలువుదోపిడీ చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్ఐ కె.చంద్రశేఖర్ తెలిపారు. తణుకు సీఐ కృష్ణకుమార్ సిబ్బంది నిందితులను తణుకు తేతలి వైజంక్షన్‌లో ఈనెల 21వ తేదీన అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బుట్టాయిగూడెం మండలం కె రామచంద్రపురం గ్రామానికి చెందిన ప్రస్తుతం పైడిపర్రులో వుంటున్న ఏలూరి ప్రేమ్ కుమార్, వీరవాసరం మండలం నవుడూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం పైడిపర్రులో వుంటున్న కాపా సుధాకర్‌లు రహదారులు, జంక్షన్‌లలో వంటరిగా వున్న వారికి బైక్‌లపై లిఫ్ట్ ఇస్తా మని నమ్మబలికి వారిని బైక్‌లపై ఎక్కించుకుని నిర్మానుష ప్రదేశాలకు తీసుకెళ్లి వారి వద్ద ఉన్న నగదు, నగలు, మొబైల్ ఫోన్‌లను కాజే స్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిపై తణుకు పట్టణం, రూరల్ పోలీస్ స్టేష న్లలో మొత్తం 6 కేసులు నమోదైనట్లు తెలి పారు. వీరి వద్ద నుంచి 41 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు టచ్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ. 2 లక్షల 87 వేలు వుంటుందని తెలిపారు.

ఎస్పీకి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల వినతి

ఆచంట, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): వాట్సప్ గ్రూపుల ద్వారా కొన్ని న్యూస్ చానల్స్ ప్రతినిధులపై అసత్య ప్రచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా తరుపున అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాసరావు శనివారం ఎస్పీకి వినతి పత్రం అందించారు. భవిష్యత్తులో ఇటువంటి అసత్య ప్రచార పోస్టులు పెట్టకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరారు.



భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా

సీసీ కెమెరా చూస్తోంది!

- అన్ని పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటు
- సుప్రీం కోర్టు ఆదేశాలతో కదలిక
- పారదర్శకత కోసమే ఈ చర్యలు

సహజంగా పోలీసులపై అనేక ఆరోపణలు వస్తుంటాయి. పోలీస్ స్టేషన్లలో సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయంటారు.. అకారణంగా నిందితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని చెబుతారు.. సకాలంలో కోర్టులకు నిందితులను హాజరుపర్చడం లేదని.. రోజుల తరబడి స్టేషన్లలో చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆరోపిస్తారు.. వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టకుండా బాధితులను వేధింపులు చేస్తున్నారు.. అంటూ ఇలాంటి ఆరోపణలు ఎక్కువగా వింటాం. వాస్తవంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఇలాంటి పరిస్థితులు ఉండవు. పోలీసులపై వస్తున్న ఈ ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేము గాని నిరంతరం క్రిమినల్స్ వేటలో ఉండే పోలీసులు కూడా ఎన్నో ఒత్తిడిలు ఎదుర్కొంటున్నారు. ఎందరో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఏదిఏమైనా పారదర్శకత కోసం సీసీ కెమెరాలు తెరపైకి వచ్చాయి. సుప్రీంకోర్టు చర్యలు చేపట్టింది. అన్ని పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గతంలోనే సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో దేశంలో అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

ఏలూరు క్రైం/భీమవరం క్రైం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని 2022లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వగా 2023లో పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లాలో పట్టణ పోలీస్ స్టేషన్లలో 10 కెమెరాలు, రూరల్ పోలీస్ స్టేషన్లలో 8 కెమెరాల వంతున అమర్చారు. జిల్లాలోని లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లతో పాటు సీసీఎస్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్లు మొత్తం 39 ఉన్నాయి. వీటిలో 352 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు సంబంధిత ఎస్‌హెచ్‌వో రూములో, జిల్లా పోలీస్ కార్యాలయానికి లింకు, డీజీపీ కార్యాలయానికి లింకును కలిపి ఉంచారు. దీంతో స్టేషన్‌కు ఎవరైనా బాధితులు వచ్చి వెయిటింగ్ రూములో గాని, రిసెప్షన్ కౌంటర్ వద్ద కాని ఉంటే ఎస్‌హెచ్‌వో తన రూములో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి వెంటనే ఆయన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. అంతేకాకుండా బాధితులు ఎప్పుడు వచ్చారు. ఎప్పుడు ఫిర్యాదు ఇచ్చారు అనేవి స్పష్టంగా రికార్డు అవుతూనే ఉన్నాయి. ఎవరైనా లంచాలకోసం వేధించినా ప్రతిది కూడా స్టేషన్‌లో రికార్డు అవుతూనే ఉంటాయి. ఇంచుమించు ఆ స్పీకర్లు వాయిస్‌ను రికార్డు చేయగలవని చెబుతున్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో సహాయ పడతాయని తెలుస్తుంది.

సీసీ కెమెరాలకు మరమ్మతులు

పశ్చిమగోదావరి జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణ సరిగా లేకపోవటంతో కొన్ని పని చేయడం లేదు. ఇటీవల హైకోర్టు ఆదేశాలతో అధికారుల్లో చలనం వచ్చింది. హుటాహుటిన కొన్ని స్టేషన్లలో కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన కొన్ని స్టేషన్లలో కెమెరాలకు మరమ్మతులు చేస్తున్నారు.

ఏలూరు జిల్లాలో కెమెరాలు పని చేస్తున్నాయి : ఎస్పీ కిశోర్



స్టేషన్‌లో జరిగే ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అవుతూనే ఉంటాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం, ముద్దాయిలను అరెస్టు చేస్తే 24 గంటల్లో కోర్టుకు హాజరుపర్చడం లాంటివి పారదర్శకంగా జరుగుతున్నాయి. పోలీసుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే ఉన్నాము. మెరుగుపర్చడానికి తగిన ఆదేశాలు, సూచనలు చేస్తూనే ఉన్నాం. అనవసర ఆరోపణలకు తావులేకుండా సీసీ కెమెరాలు అందరికి ఉపయోగార్థంగా ఉంటున్నాయి. అన్ని కెమెరాలు స్పష్టంగా పనిచేస్తున్నాయి

పశ్చిమలో 28 పోలీస్ స్టేషన్లు

పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 25 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు, మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో చిన్న స్టేషన్లకు 6 నుంచి 8 కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పట్టణ పోలీస్ స్టేషన్‌లలో 10 నుంచి 15 కెమెరాలను ఏర్పాటు చేయాలి. పట్టణ పోలీస్ స్టేషన్లలో కెమెరాల నిర్వహణ కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ మండలాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లలో కెమెరాలపై అంత శ్రద్ధ చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

కెమెరాల పనితీరు

పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కెమెరాలకు సంబంధించిన రికార్డింగ్‌ను ఉన్నతాధికారులు అవసరం వచ్చినప్పుడు పరిశీలిస్తారు. స్టేషన్‌కు సంబంధించి ఏదైనా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కెమెరాల రికార్డింగ్‌ను పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలకు ఆదేశాలు ఇస్తారు. కక్షిదారులు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో సన్నిహితంగా మెలగాలని, అలాగే వారిచ్చిన ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయవలసిన అవసరం స్టేషన్ అధికారులపై ఉంటుంది. కొందరు అధికారులు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కోర్టు కెమెరాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్న విషయాన్ని కొందరు చెబుతున్నారు.

సాక్ష్యాలుగా సీసీ కెమెరాలు

- ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏడాదిన్నర క్రితం స్టేషన్ రైటర్ ఒక వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అతనిని అరెస్టు చేశారు. మరో ఏఎస్ఐని కూడా అరెస్ట్ చేశారు. అయితే ఆ కేసులో సాక్ష్యంగా సీసీ ఫుటేజీని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసు కున్నారు.
- ఏలూరు త్రిటౌన్ పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది ఏప్రిల్ నెలలో ఏసీబీ అధికా రులు దాడి చేసి సీఐతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ళను అరెస్టు చేశారు. ఈ కేసు లో కూడా ఏసీబీ అధికారులు స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజిలనే సాక్ష్యంగా పెట్టుకున్నారు.
- ఏలూరు నగరంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగానే నగరంలో దొంగలను పోలీసులు గుర్తించి అరెస్టు చేస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమయ ంలో ఏలూరు వన్‌టౌన్‌లోని బంగారు షాపు గోడ తవ్వి చోరీకి పాల్పడిన ఉత్తర ప్రదేశ్ ముఠాను సీసీ కెమెరాల ఫుటేజ్‌ల ఆధారంగానే గుర్తించి అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు. ఇంకా మరి కొన్ని కేసుల్లో కూడా పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.
- నగరంలో మహిళల రక్షణ కోసం జిల్లా ఎస్పీ కెపిఎస్ కిషోర్ నూతనంగా ప్రవేశ పెట్టిన అభయ మహిళా రక్షక టీమ్ నగరంలో విస్తృతంగా తిరుగుతూ ఎక్కడి కక్కడే మహిళలకు, బాలికలకు, యువ తులకు రక్షణగా మేము ఉన్నామంటూ ఆత్మస్థైర్యం కల్పిస్తున్నారు. అంతేకాకుండా డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి ఉదయం స్కూళ్ళు, కాలేజీలు ప్రారంభమయ్యే సమ యంలో సాయంత్రం స్కూళ్ళు, కాలేజీలు వదిలిపెట్టే సమయంలో విద్యార్థినులను ఎవరైనా ఆకతాయిలు వేధించినా వారిని వెంటనే గుర్తించడానికి ఈ డ్రోన్ కెమెరా లను ఉపయోగిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండండి

ఏలూరు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి

ఏలూరు, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధుల పట్ల పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం ఎన్నికల నిర్వహణపై పీవో, ఏపీవోలకు రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో విధులు, పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించారు. పలు సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని వివరించారు. బ్యాలెట్ పేపర్‌ను ఏ విధంగా మడతపెట్టి బ్యాలెట్ బాక్సులో వేయాలో వివరించారు. ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల స్వీకరణ, స్టాట్యూటరి, నాన్ స్టాట్యూటరీ కవర్లు, పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్టు ప్రకారం పరిశీలించుకుని తీసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనీస్ శ్రీనివాస్, ఫణిలు ఓటు వేసే విధానం, పోలింగ్ సిబ్బంది నియామకం, పోలింగ్ మెటీరియల్, ముఖ్యమైన ఎన్నికల సామగ్రి తనిఖీ, పోలింగ్ కేంద్రానికి చేరిన వెంటనే చేయాల్సిన విధులపై వివరించారు. పోలింగ్ కేంద్రంలోని ప్రవేశార్హత, ఓటరు జాబితా, ఛాలెంజ్ ఓటు, టెండరు ఓటు, అంధులు, నిస్సహాయ ఓటర్లకు బ్యాలెట్ సిద్ధం చేయడం పోలింగ్ ఏజెంట్లు గమనించాల్సిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నికల అధికారులకు బ్యాలెట్ బాక్సు ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో కె విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటి పాల్గొన్నారు.

ఆస్పత్రి ఫార్మసీ గదిలో వీడియో గేమ్

సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న వీడియో



జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి లోని ఫార్మసీ గదిలో వీడియో గేమ్ ఆడుతున్న బాలుడు

జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి పనిగంటల సమయంలో రోగులకు మందులు ఇచ్చే ఫార్మసీ గదిలో కంప్యూటర్ లో వీడియో గేమ్స్ ఆడుతూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్నది. ఈ ఘటనతో ఆసుపత్రి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కనిపిస్తున్నది. ఫార్మసీ సిబ్బంది తమ పనులు చేసుకుంటూనే ఉన్నారు. బాలుడు తన పాటికి తాను వీడియో గేమ్ ఆడుతూనే ఉన్నాడు. కానీ ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదు. ఈ ఘటనపై పలు విమర్శలు వినబడుతున్నాయి.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీల్‌కుమార్

బాలల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : బాలల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. సునీల్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో జువైనల్ యాక్ట్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఎం.సునీల్‌కుమార్ మాట్లాడుతూ బాలల సంక్షేమ చట్టాలు అమలు చేయడం కోసం ఎప్పటికప్పుడు అధికారులు కృషి చేయాలని సూచించారు. చట్టంతో విభేదించిన బాలలతో ప్రవర్తించవలసిన విధి విధానాలను అలాగే వారికి కల్పించాల్సిన పునరావాస సౌకర్యాలపైన ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో బాల్య వివాహాలు అక్కడక్కడ కొనసాగుతున్నాయని, వీటిని సమష్టి కృషితో నిరోధించాలని సూచించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కెకె బులికృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ శారద, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా డీసీపీవోలు సూర్యచక్రవేణి, రాజేష్, ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ శ్రీవల్లి, సీడబ్ల్యుసీ మెంబర్ పి.వెంకటేశ్వరరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పీవీఎన్ మునీశ్వరరావు, ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులపై విజిలెన్స్ దాడులు



ఏలూరు క్రైం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) :విజిలెన్స్ డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావు, సీఐలు పి.శివరామకృష్ణ, డి ప్రసాద్‌కుమార్, ఎస్ఐ కె సీతారామ్ వారి సిబ్బంది కలిసి ఏలూరు, భీమవరాలలో శనివారం విస్తృతంగా పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. ఏలూరులోని మెస్సర్స్ శ్రీమౌర్య ఫ్యూయల్స్, మెస్సర్స్ పార్వతీ ఎనర్జీ స్టేషన్, భీమవరంలో మెస్సర్స్ పృథ్వీ ఫిల్లింగ్ స్టేషన్, మెస్సర్స్ పుష్ప సర్వీసెస్ సెంటర్లలో పెట్రోల్, డీజిల్ నిల్వలను తనిఖీలు చేశారు. అగ్ని మాపక నియంత్రణ పరికరాలు, డెన్సిటీ కొలతల తేడాలు, స్టాక్ బుక్‌లో తేడాలు, ఇన్‌వాయిస్ బిల్లులను తనిఖీలు చేశారు. పెట్రోల్ బంకులలో చిప్‌లు ఏమైనా అమర్చారా అని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మెస్సర్స్ పుష్పా సర్వీసెస్ సెంట్రల్ 16 నాజల్స్ తనిఖీలు చేయగా అందులో ఒక నాజల్‌లో ఐదు లీటర్ల ప్రామాణిక కొలతకు 30 మిల్లీ లీటర్ల తక్కువ పరిమాణం వచ్చినట్లు గుర్తించారు. దీంతో ఎల్‌ఎంయాక్టు 2009 ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా పెట్రోల్ బంకుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



శనివారం పవర్‌పేట రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ వద్ద రద్దీ

రంగంలోకి దిగిన రైల్వే అధికారులు

పత్తాలేని ఏజెంట్లు.. వచ్చినవారికందరికీ లభించిన తత్కాల్ టిక్కెట్లు
ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు పవర్‌పేట రైల్వే స్టేషన్‌లో ఏజెంట్లదే పవర్ అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి రైల్వే అధికారులు స్పందించారు. ఆఘమేఘాల మీద విజయవాడ నుంచి ప్రత్యేక బృందాలు ఏలూరు చేరుకుని తమదైన శైలిలో విచారణ చేపట్టారు. మరోవైపు ఏలూరు రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ శనివారం ఉదయమే పవర్‌పేట చేరుకుని అక్కడ ఉన్న ఉద్యోగులను విచారించారు. మరోవైపు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పవర్‌పేట రైల్వే స్టేషన్‌లోనే ఉండి తత్కాల్ టిక్కెట్ల జారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఒకొక్కరు ఎన్ని టిక్కెట్లు తీసుకుంటున్నారో కూడా ఆయన పరిశీలించారు. విజయవాడ రైల్వేశాఖకు చెందిన నిఘా విభాగాల అధికారులు కూడా శనివారం ఏలూరు నగరానికి చేరుకుని పెద్ద రైల్వేస్టేషన్, పవర్‌పేట స్టేషన్లలో తమదైనశైలిలో విచారణ చేపట్టారు. మొత్తం మీద తత్కాల్ టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకోవడానికి రోజూ వచ్చే ఏజెంట్లు శనివారం నాడు దరిదాపుల్లో రాకపోవడం గమనార్హం. ఇంకా రోజు తత్కాల్ టిక్కెట్ల కోసం రిజర్వేషన్ ఫామ్స్ రిజర్వేషన్ కౌంటర్ వద్ద సీరియల్ నెంబర్ వేసి ఉంచేవారు. కాని శనివారం అవి కూడా లేకుండా వాటిని తీసుకుని ఏజెంట్లు పరారీ అయ్యారు. శనివారం నాడు తత్కాల్ రిజర్వేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి టిక్కెట్లు పట్టుకుని సంతోషంగా తిరిగి వెళ్ళారు. తమ ప్రయాణానికి రైల్వే టిక్కెట్లు దొరికాయంటూ ముచ్చటపడుతూ వెళ్ళిపోయారు. మొత్తం మీద ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి రైల్వే అధికారులు స్పందించి గట్టి నిఘా పెట్టారు.

భర్త మరణం తట్టుకోలేక.. ఆత్మహత్య

కలిదిండి, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : జీవిత చరమాంకంలో అన్నీ తానై చూసుకుంటున్న భర్త మరణాన్ని తట్టుకోలేక పోయింది. మానసికంగా స్థిమితం కోల్పోయింది. ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చివరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ లోకాన్ని విడిచింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలివి.. పెదలంక పంచాయతీ పరిధి పల్లిపాలెంకు చెందిన బొడ్డు మారెమ్మ (72) భర్త నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కాగా వివాహలై వెళ్లిపోవడంతో చాలా కాలం నుంచి మారెమ్మ దంపతులిద్దరే ఉంటున్నారు. ఈ క్రమంలో నాలుగు నెలల కిందట భర్త అనా రోగ్యంతో మృతి చెందడంతో మారెమ్మ తట్టు కోలేక పోయింది. అప్పటి నుంచి మానసికంగా కుంగిపోయి మతి స్థిమితం కోల్పోయింది. చివరకు ఈ నెల 18న ఎలుకల మందును నీటిలో కలుపుకుని తాగింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కైకలూరు ప్రభుత్వాస్పత్రికి ఆపై ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిన్న చోరీ.. నేడు రికవరీ!

దొంగ అరెస్టు.. 49 కాసుల బంగారం స్వాధీనం... పరారీలో మైనర్

ఆచంట, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): పెనుగొండలో తాళం వేసిన ఇంటిలో సుమారు 25 లక్షలు విలువ చేసే 49 కాసులు బంగారం ఆభరణాలు శుక్రవారం చోరీ జరగ్గా ఈ కేసును 24 గంటల్లో ఛేదించడం పట్ల జిల్లా ఎస్పీ నయీం అస్మి పోలీసులను అభినందించారు. శనివారం ఆచంట పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారం చోరీ వివరాలను ఎస్పీ వివరించారు. పెనుగొండకు చెందిన గుబ్బల లక్ష్మీనారాయణ దంపతులు ఈ నెల 17న తమ ఇంటికి తాళం వేసి షిర్డీ యాత్రకు వెళ్ళగా తిరిగి 21న తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంటిలో ఉన్న 49 కాసుల బంగారు వస్తువులను దొంగలు దోచుకుపోవడం జరిగిందని బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. నరసాపురం డీఎస్పీ జి. శ్రీవేద నేతృత్వంలో పెనుగొండ శివారు చిన్నంవారి పాలెం సిద్ధాంతం రోడ్డు వద్ద నివాసం ఉంటున్న నిందితుడు కోసూరి పోతురాజును అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మైనర్ అయిన మరో యువకుడు పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నేరస్తుడిని 24 గంటల్లో అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరి చేసిన డీఎస్పీ శ్రీవేద, సీఐ రాయుడు విజయ కుమార్, ఎస్ఐలు గంగాధరరావు, స్వామి కేవీ రమణలను అభినందించారు. చోరీకి గురైన తమ బంగారాన్ని 24 గంటల్లో తిరిగి తమకు అప్పగించిన పోలీసులకు బాధితులు లక్ష్మీ నారాయణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

ఆచంట, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మోటారు సైకిళ్ల దొంగతనం కేసులో అరెస్టు అయ్యి గత సంవత్సరం నవంబరు 4న నరసాపురం సబ్‌జైలు నుంచి రిలీజ్ అయిన మత్స్యపురికి చెందిన కారేపల్లి ఏసురత్నంను పోలీసులు అరెస్టు చేశారు. జైలు నుంచి విడుదలైన ఏసురత్నం కదలికలను పరిశీలించారు. అనుమానం వచ్చి ఏసురత్నంను విచారించగా అతను జైలు నుంచి వచ్చిన తరువాత పాలకొల్లు, పోడూరు, పెనుమంట్ర పరిధిలో 10 మోటారు సైకిళ్లను దొంగతనం చేసినట్లు చెప్పాడు. అతని వద్ద నుంచి చోరీకి గురైన పది మోటారు సైకిళ్లను రికవరి చేసినట్టు డీఎస్పీ శ్రీవేద తెలిపారు. అరెస్టు కాబడిన ఏసురత్నంపై గతంలో నరసాపురం టౌన్, రూరల్, పాలకొల్లుటౌన్, భీమవరం టౌన్ ,అత్తిలి, మొగల్తూరుల్లో మోటారు సైకిళ్ల దొంగతనాలు కేసులు ఉన్నాయన్నారు.



రికవరీ చేసిన బంగారు ఆభరణాలను చూపిస్తున్న ఎస్పీ నయీం అస్మి

మహిళల అదృశ్యంపై ప్రత్యేక దృష్టి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మహిళల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించేలా జిల్లాలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ వద్ద కేసుల వివరాలతోపాటు, పోలీస్‌స్టేషన్ సమాచారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌లో నమోదైన ప్రతి కేసు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్ అనుసరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ డి.విశ్వనాథ్, సీఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్ వద్ద రౌడీషీటర్ హల్‌చల్

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): తమ వారిని పోలీస్‌స్టేషన్‌కు పట్టుకొస్తారా... ప్రభుత్వం మారిందని దీమానా అంటూ సూర్యచంద్రరావుపేటకు చెందిన ఓ రౌడీషీటర్ ద్వారకాతిరుమల పోలీసు స్టేషన్ ముందు శనివారం రాత్రి చిందులు తొక్కాడు. తమ వాళ్లను విడిచి పెట్టాల్సిందే అంటూ హడావుడి చేశాడు. సూర్యచంద్రరావు పేటలో జరుగుతున్న కోడిపందేల స్థావరంపై ద్వారకాతిరుమల పోలీసులు శనివారం దాడి చేశారు. ఈక్రమంలో 11మంది పందెగాళ్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.21,110 నగదు, నాలుగు బైక్‌లు, కోడిపుంజును స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. దీంతో ఆ రౌడీషీటర్ స్టేషన్ వద్దకు వచ్చి చేసిన హడావుడి అంతాఇంతా కాదు. దీన్ని గమనించిన ఎస్సై సుధీర్ సదరు రౌడీషీటర్‌ను మందలించి పంపి వేశారు.

ఇన్సూరెన్స్ కేసులపై అవగాహన కల్పించండి

భీమవరం క్రైం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులపై కక్షిదారులకు అవగాహన కల్పించి మార్చి 8న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీ చేయాలని మూడో అదనపు జిల్లా న్యాయాధికారి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ న్యాయవాదులకు సూచించారు. సుమారు 200 ఇన్సూరెన్స్ కేసులు రాజీకి ఉన్నాయన్నారు. సమావేశంలో న్యాయవాదులు నిమ్మల సత్యనారాయణ, పాకా రమేష్‌బాబు, ఎన్.సుధీర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెంటపాడు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : జువ్వలపాలెం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం మండలంలోని ప్రత్తిపాడు, అలంపురం, రాచర్ల, వల్లూరుపల్లి, దర్శిపర్రు గ్రామాలతో పాటు పరిశ్రమల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఈఈ కె. నర్సింహమూర్తి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

27న మార్టేరులో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పెనుమంట్ర, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్, మారుటేరులో ఈ నెల 27వ తేదీన వ్యవసాయ డిప్లొమా చేసిన వారి కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు పరిశోధనా సహ సంచాలకులు డా. టి. శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తిగల వారు 27 ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. మరింత సమాచారం కోసం గ్రామీణ ఫౌండేషన్ సోషల్ ఇంపాక్ట్ సంస్థ వారిని 81259 48927, 93475 27145 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చదరంగంలో ఉచిత శిక్షణ



కాళ్ళ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : చిన్నారుల్లో ఏకాగ్రత పెంపునకు చదరంగం దోహదపడుతుందని కాళ్ళ ఎస్ఐ నాళం శ్రీనివాసరావు అన్నారు. కాళ్ళలో సాయి భావన ఇంగ్లీషు మీడియం స్కూల్లో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్‌లో ఉచిత శిక్షణ తరగతులు ఎస్ఐ శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ పిల్లలను సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంచి క్రీడలలో శిక్షణ ఇప్పించాలన్నారు. చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిషోర్, పాఠశాల నిర్వాహకుడు ఎం బుజ్జిబాబులను అభినందించారు.

రెడ్‌క్రాస్‌లో చేరి సమాజ సేవ చేయాలి

భీమవరం టౌన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వం పొంది సమాజ సేవలో భాగస్వాములు కావాలని కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. నాగేశ్వరరావు అన్నారు. ఫార్మసీ కళాశాలలో శనివారం రెడ్ క్రాస్ సంస్థ సభ్యత్వ నమోదు నిర్వహించారు. సభ్యత్వ నమోదు రుసుము తదితర వివరాల కోసం ఫోన్ నంబరు 9848433131లో సంప్రదించాలన్నారు. రంగసాయి, అధ్యాపకులు పి. నాగశ్రావణి, వి. లక్ష్మి, కె. దివ్యశ్రీ, తులసి తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆకివీడురూరల్ ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ ఎస్ఈ రఘునాథబాబు అన్నారు. దుంపగడపలో వినియోగదారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 13,441మంది వినియోగదారులను పోర్టల్ ద్వారా సంప్రదించామని, 983మంది స్పందించి లాగిన్ అయ్యారని, 650 పూర్తి అయ్యాయని తెలిపారు. సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారుల్ని ప్రభుత్వ బడుల్లో చేర్చండి

ఆకివీడు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈవోలు రవీంద్ర, సీతారామయ్య అన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణలో భాగంగా నాల్గో రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేస్తున్న బొమ్మలను పరిశీలించి మాట్లాడారు. పిల్లల్లో సృజనాత్మకతను గమనించాలని, మంచి అలవాట్లు నేర్పించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

పెంటపాడు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈవోలు ఎం.శ్రీనివాస్, టీవీ రామకృష్ణ అన్నారు. రెండురోజులపాటు జరిగే జోనల్ స్థాయి విద్యార్థుల ఆటల పోటీలు శనివారం పెంటపాడు ఎస్‌టీవీఎన్ పాఠశాలలో ప్రారంభించారు. పీడీ కన్నారెడ్డి ఆధ్వర్యంలో తొలిరోజు రన్నింగ్, త్రో బాల్ తదితర పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపర్చిన పోస్టు బేసిక్ పాఠశాల విద్యార్థులను హెచ్‌ఎం రాజేష్, పేరెంట్ కమిటీ అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు తదితరులు అభినందించారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

నరసాపురం టౌన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): గెలుపోటములు క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని ఎంఈవో పుష్పరాజ్యం అన్నారు. శనివారం పట్టణంలోని మిషన్ హైస్కూల్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి బాలికల ఆటల పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్ పోటీల్లో తూర్పుతాళ్ళు స్కూల్ విద్యార్థులు, వాలీబాల్ విభాగంలో వైఎస్‌పాలెం బాలికలు విజయం సాధించినట్లు కో ఆర్డినేటర్ తెలిపారు.

ఉయ్యాలవాడ సేవలు చిరస్మరణీయం

పెంటపాడు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడిగా ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయమని రైతు కార్యాచరణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి విజయానందరెడ్డి అన్నారు. శనివారం పెంటపాడు రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో నర్సింహారెడ్డి వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొవ్వూరి విజయభాస్కరరెడ్డి, కర్రి పృథ్వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌంజీపాడు ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఆలపాటి

పెంటపాడు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మౌంజీపాడు ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఆలపాటి రామకృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ సర్పంచ్‌గా ఉన్న మైలవరపు స్వర్ణలత వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా ఉపసర్పంచ్‌గా ఉన్న ఆలపాటి రామకృష్ణ ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితరులు ఆలపాటికి అభినందనలు తెలిపారు.

పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

పెనుగొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సిద్ధాంతం జడ్పీ హైస్కూల్ 1997-98 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు సుమారు రూ. లక్ష 70వే ల ఖరీదు చేసే ఆర్‌వో ప్లాంట్‌ను శనివారం పాఠశాలకు బహూకరించారు. ఆనాటి గురువులు సత్యనారాయణరెడ్డి, శ్రీదేవిని తీసుకువచ్చి స్కూలులో ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆనాటి గురువులను సత్కరించారు. సర్పంచ్ చింతపల్లి గనిరాజు, విజయవాడ ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు, మచిలీపట్నం సీఐ వాసా వెంకటేశ్వరరావు, ముద్రగడ నాగేశ్వరరావు, సయ్యపరెడ్డి గణపతి, కంచర్ల గుప్తా, సానబోయిన అనిల్, బొక్కా మార్కండేయులు, వానపల్లి చిన్ని, దంగేటి చంద్రరావు, పేరూరి నాగు, హెచ్‌ఎం కెఎస్‌వీ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల ప్రోత్సాహంతో విద్యార్థులు రాణించాలి

కాళ్ళ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): దాతలు సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని రాణించాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ కేవీఈ సుబ్బరాజు అన్నారు. సీసలి హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడిని అధిగమించి మంచి మార్కులు ఎలా సాధించాలో ఆయన సూచించారు. అనంతరం జయలక్ష్మి సీఫుడ్స్ ఎండీ మహినాథ్ ఆర్థిక సహకారంతో పాఠశాలకు సుమారు రూ. 50 వేలు విలువ చేసే సీలింగ్ ఫ్యాన్‌లతోపాటు విద్యార్థులకు ప్యాడ్స్ కంపాస్ బాక్సులు అందజేశారు. గైడ్‌లను జనసేన గ్రామ అధ్యక్షుడు నూకల భోగేంద్రబాబు ఆర్థిక సహకారంతో అందజేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శించిన ట్రైనీ డీఎస్పీ

మొగల్తూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల పూర్వాపరాలను, వాటిపై తీసుకుంటున్న చర్యలును ట్రైనీ డీఎస్పీ కె.మానస అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సీఐ దుర్గా ప్రసాద్, ఎస్ఐ వాసు తదితరులున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్

పోడూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శని, ఆదివారాలు రెండు రోజులు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్టు పోడూరు ఈవోపీఆర్డీ వైభవతి తెలిపారు. శనివారం పండితవిల్లూరులో చెత్త సేకరణను ఆమె పరిశీలించి మాట్లాడుతూ చెత్త సేకరణ రిక్షాలు ఇంటింటికీ వెళ్లి తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరిస్తాయని, దీనిపై ఇప్పటికే గృహిణులకు అవగాహన కల్పించామన్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శిలు రెండు రోజులు పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించామన్నారు. పండితవిల్లూరు సచివాలయ కార్యదర్శి సీహెచ్. వెంకటరెడ్డి, కవిటం కార్యదర్శి కె.కృష్ణవేణి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ.. సౌకర్యాలు నై!


తణుకులోని ఈఎస్ఐ ఆస్పత్రి

- రెండేళ్లుగా షుగర్ కిట్‌ల కొరత
- కార్మికుల జేబుకు చిల్లు
- లేడీ గైనకాలజిస్టు లేక మహిళల పాట్లు

తణుకు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కార్మిక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలో రెండేళ్లుగా షుగర్ కిట్లు అందుబాటులో లేవు. కార్మికుల ఆరోగ్య అవసరాలు నేపథ్యంలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. షుగర్ పరీక్షలు నిర్వహించే ఎనలైజర్(యంత్రం) కూడా పనిచేయడం లేదు. గ్లూకోమీటర్ ద్వారానే పరీక్షలు చేస్తున్నారు. యంత్రం అందుబాటులో ఉన్నప్పటికీ పరీక్షలకు అవసరమైన కిట్లు లేవు. దీంతో కార్మికులు షుగర్ పరీక్షల కోసం బయట ల్యాబ్‌లను ఆశ్రయించి సొంతంగా డబ్బు చెల్లించుకోవాల్సి వస్తుంది. కార్మికులు ఈఎస్ఐ కార్పొరేషన్‌కు తమవంతు వాటాతో పాటు పరిశ్రమ వాటా కలిపి చెల్లింపులు చేయడం జరుగుతుంది. తమ వంతు వాటా చెల్లించినప్పటికి ప్రభుత్వం డిస్పెన్సరీలో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించడం లేదని కార్మికులు వాపోతున్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో సమారు 20 వేల మంది కార్మికులు నమోదై ఉంటారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వైద్యం చేయించుకునే అవకాశం ఉంటుంది. వారికి అవసరమైన అన్ని రకాలు వైద్య సేవలు అందించాలి. అయితే అరకొర సౌకర్యాలతోనే కాలం గడుపుతున్నారని కార్మికులు వాపోతున్నారు.

వెంటాడుతున్న వైద్యుల కొరత

డిస్పెన్సరీని వైద్యులు కొరత వెంటాడుతున్నది. ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒకరు మాత్రమే కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. మరో వైద్యుడు వారానికి మూడు రోజులు (సోమ, బుధ, శుక్రవారాల్లో) మాత్రమే వస్తుంటారు. కార్మికులకు పూర్తిస్థాయి వైద్య సేవలు మాత్రం అందడం లేదు. అలాగే 14 మంది సిబ్బందికి కేవలం ఏడుగురు మాత్రమే పని చేస్తున్నారు. మరో ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవుట్ సోర్సింగ్ విధానంలో ఇద్దరు నర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టులు ఎప్పటికి భర్తీ చేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో కార్మికులు గైనకాలజిస్టు వైద్యురాలిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ వైద్యురాలు లేకపోవడంతో మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిస్పెన్సరీ పనివేళలు గతంలో మాదిరిగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీగా రాజశేఖరాన్ని గెలిపించాలి

కూటమి నాయకుల ప్రచారం

గణపవరం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కూటమితోనే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ అన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కోరుతూ శనివారం పిప్పరలో జీఎస్ఆర్ విద్యాసంస్థల్లో, అలాగే ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలు, కళాశాలల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాజశేఖర్‌ను గెలిపించాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందన్నారు. జడ్పీ ఛైర్మన్ గంటా పద్మశ్రీ, ఎన్నికల పరిశీలకుడు మూర్తి యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వాసురాజు, టీడీపీ నాయకులు యాళ్ళ సుబ్బారావు, దండు బాబ్జీరాజు, కూనసాని నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మల ప్రచారం

పాలకొల్లు టౌన్: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి. రాజశేఖరంను గెలిపించాలని మంత్రి నిమ్మల రామానాయడు శనివారం పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఆదిత్య కళాశాలలో గ్రాడ్యుయేట్లను కలిసి తొలి ప్రాధాన్యతా ఓటు రాజశేఖరానికి వేయాలని అభ్యర్థించారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌వి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర, నియోజక వర్గ పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి, జీవీ, పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఏసీ ఛైర్మన్, భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు కోరారు. శనివారం భీమవరం 15, 16, 17 వార్డుల్లో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పట్టభద్రులకు కరపత్రాలు పంచి ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గ పరిశీలకులు బుద్ద నాగజగదీశ్వరరావు, దాసరి ఆంజనేయులు, నారాయణమ్మ, కోళ్ళ నాగేశ్వరరావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

తణుకు: గ్రూప్-2 అభ్యర్థుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, డాక్టర్ శ్యామ్ చంద్ర శేషుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం రూరల్: రాజశేఖరంను గెలిపించాలని శనివారం కూటమి నాయకులు మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ తదితర కళాశాలల్లో అధ్యాపకులు, పట్టభద్రుల్ని కలిసి ఓట్లను అభ్యర్థించారు. మైనార్టీ సెల్ సలహాదారు షరీఫ్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, సూర్యనారాయణరాజు, కలవకొలను తాతాజీ, పీవీఆర్, వాతాడి ఉమా, జక్కం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టభద్రులంతా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అభ్య ర్థించారు. బుధవారం పట్టణంలో పట్టభద్రులను కలసి కరపత్రాలను అందజేశారు. పట్నాల రాంపండు, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, సురగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉండి: రాజశేఖరంను గెలిపించుకుందామని ఉండి డీసీ ఉపాధ్యక్షుడు మంతెన సాయిలచ్చిరాజు పిలుపునిచ్చారు. శనివారం ఉండి రాజులపేటలోని శశి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాఠశాల డైరెక్టరు ఖండాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ తామంతా రాజశేఖరాన్ని గెలిపిస్తామన్నారు.


పిప్పరలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ మహేశ్


తణుకులో ఎమ్మెల్యే ఆరిమిల్లి ప్రచారం


భీమవరంలో ఎమ్మెల్యే అంజిబాబు, తోట ప్రచారం


ఉండి శశిలో సాయిలచ్చిరాజు ప్రచారం

ఇం(ట)టర్వ్యూ..

టెండర్ల స్థాయిలో రూ. 5 కోట్ల పనులు



టి.రామ్‌కుమార్
మున్సిపల్ కమిషనర్, తణుకు

- **అభివృద్ధి పనులు జరుగుతున్నాయా?**
  జవాబు: పట్టణంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు కల్వర్టులు వంటి సుమారు రూ. 4 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి.
- **ఎన్ని పనులు మంజూరయ్యాయి?**
  జవాబు: వివిధ వార్డుల్లో సుమారు 20 పనులకు గాను రూ. 15 కోట్లు మంజూరయ్యాయి. ఆయా పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది.
- **టెండర్ల స్థాయిలో ఎన్ని పనులు ఉన్నాయి?**
  జవాబు: రూ. 5 కోట్ల పనులు ఉన్నాయి. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు చేపడతాం.

(ఆంధ్రజ్యోతి-తణుకు)

శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

తణుకు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 25వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి తణుకు నుండి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డీఎం సప్పా గిరిధర్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు టిక్కెట్ ధర పెద్దలకు రూ. 830, పిల్లలకు రూ.460 అని తెలిపారు. రిజర్వేషన్ కోసం ఫోన్ 94404 19144లో సంప్రదించాలని కోరారు.

'దిడ్ల'కు మద్దతుగా ప్రచారం

భీమవరం అర్బన్/పాలకోడేరు , ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని ఎమ్మెల్సీ గోపి మూర్తి కోరారు. పట్టణంలోని పలు విద్యాసంస్థలలో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. యుటీఎఫ్ నాయకులు విజయరామరాజు, అబ్రహాం, నాగబాబు, రామకృష్ణంరాజు, బి. వాసుదేవరావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు. దిడ్ల రాఘవులును గెలిపించాలని కోరుతూ శనివారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జేఎన్వీ గోపాలన్ శృంగవృక్షంలో ప్రచారం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షుడు శేషపు అశ్రియ్య తదితరులు పాల్గొన్నారు.

హర్షకుమార్ ప్రచారం

తణుకు రూరల్: పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా తన కుమారుడు సుందర్‌ను గెలిపించాలని మాజీ ఎంపీ హర్షకుమార్ తేతలిలో ప్రచారం నిర్వహించారు. జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన

అత్తిలి, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు సందర్భంగా అత్తిలి ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు కళ్లెలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే అత్తిలి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని కోరారు. చికిత్స పొందితే త్వరగా తగ్గుతుందన్నారు. షుగర్, ఎయిడ్స్ బాధితులకు క్షయ సోకే అవకాశాలు ఎక్కువని వైద్యాధికారులు తెలిపారు. టీబీ సూపర్‌వైజర్ కె. గిరిబాబు, కె. రమేష్‌బాబు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలి

తణుకు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు శాసనసభలో ప్రస్తావించి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు ఎమ్మెల్యే ఆరిమిల్లిని కోరారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరిమిల్లిని కలసి వినతి పత్రం అందజేశారు. సంఘ నాయకులు నాగలక్ష్మి, రామశ్రీను, వెంకట్రావు, దామోదరరెడ్డి, వెంకటేశ్వరరావు, సత్య నారాయణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి నిధులు మంజూరు

మొగల్తూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరు పంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో ఇంకుడు గుంటలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సర్పంచ్ పడవల మేరీ తెలిపారు. శనివారం పంచాయతీ వార్డు సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి పథకంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. భూగర్భ జలాల అభివృద్ధికి విధిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మొగల్తూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కాళీపట్నం తూర్పు గ్రామానికి చెందిన రంగిశెట్టి రామారావు (77)అనే వృద్ధుడు శనివారం గ్రామంలో రహదారిపై నడిచి వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వాసు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.


బహుమతులు ఇస్తున్న మంత్రి నిమ్మల

'ఉపాధ్యాయులుగా గౌరవం పొందాలి'

పాలకొల్లు టౌన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులుగా నియమితులై గౌరవం పొందాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎంవీఎం హైస్కూల్లో నిర్వహిస్తున్న డీఎస్సీ అభ్యర్థుల ఉచిత కోచింగ్‌ను మంత్రి శనివారం పరిశీలించారు. శిక్షణ పొందిన వారికి నిర్వహించిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 20 మందికి మంత్రి బహుమతులు అందించారు.


క్షీరారామంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉప కమిషనర్

ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి

పాలకొల్లు అర్బన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పంచారామ క్షేత్రమైన పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను దేవదాయ శాఖ ఉప కమిషనర్ రమేష్ బాబు శనివారం పరిశీలించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని సూచించారు. ఏసీ ఈవి సుబ్బారావు, ఈవో ముచ్చర్ల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్: భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రమేష్ బాబు సూచించారు. శనివారం గునుపూడి సోమేశ్వరస్వామి, భీమేశ్వర స్వామి ఆలయాల్లో శివరాత్రి ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే నత్తా రామేశ్వరం, జుత్తిగ ఆలయాల్లో శివరాత్రి ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్ళాలని సూచించారు.

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి : కలెక్టర్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం టౌన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి వద్ద లంచం తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నాగరాణి హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లో ఆమె వైద్య ఆరోగ్య శాఖ, సివిల్ సప్లై, అన్న క్యాంటీన్లు, ఈ-శ్రమ పోర్టల్, ఆధార్ నమోదు కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్న క్యాంటీన్లు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్వయంగా పరిశీలించా లన్నారు. జిల్లాలో సుమారు లక్ష మంది పిల్లలకు ఆధార్ నమోదు చేయవలసి ఉందని, ప్రత్యేక చర్యలు తీసుకుని నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. అసంఘటిత రంగాల్లో పని చేసే కార్మికులను గుర్తించి ఈ శ్రమ పోర్టల్‌లో నమోదు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, డీఎం అండ్ హెచ్ ఓ బి.బాలు నాయక్, జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎన్.సరోజ, డ్వామా పీడీ డా. కె.సిహెచ్ అప్పారావు, జిల్లా కార్మిక శాఖాధికారి ఎ.లక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'ఐకమత్యంగా ఉంటాం'

నరసాపురం టౌన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అనుకోని సంఘటనల వల్ల మా మధ్య గొడవలు జరిగాయి.. మళ్లీ అటువంటి ఘటనలకు తావివ్వకుండా ఐక్యంగా ఉంటామని రెల్లి, అరుంధతీ సామాజిక వర్గాల నాయకులు స్పష్టం చేశారు. శనివారం అరుంధతీపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ, కడిమి ప్రవీణ్‌కుమార్, పెడారి శేఖరం మాట్లాడారు. ఈ నెల 7న జరిగిన ఘర్షణల వల్ల అరుంధతిపేటలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న తమ మధ్య గొడవలకు దారి తీసిందని, దీని వల్ల పేటలో తొలిసారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని, ఈ సంఘటనతో పేట పెద్దలంతా సమావేశమై రానున్న రోజుల్లో ఇటువంటి పరిస్థితులు రాకూడదని నిర్ణయం తీసుకున్నారు.

కుంభమేళా అధ్యయానికి జిల్లా నుంచి అధికార బృందం

నరసాపురం, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే ప్రభుత్వం అప్రమత్తమైంది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పా ట్లకు సన్నాహాలు చేస్తోంది. మహా కుంభమేళాలో యూపీ ప్రభుత్వం చేపట్టిన పనులను అధ్యయనం చేసేందుకు జిల్లా నుంచి అధికారుల బృందాన్ని పంపింది. నరసాపురం మునిసిపల్ కమిషనర్ అంజయ్య, డీఈ ప్రవీణ్‌కుమార్, టీపీవో త్రినాథ్, పాలకొల్లు ఏఈలు ఉన్నారు. ఇప్పటికే వీరు ప్రయాగరాజ్ చేరుకుని అక్కడ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అక్కడ అధికారులతో సమా వేశమయ్యారు. మరో రెండు రోజులు అక్కడే ఉండి పూర్తి వివరాలను సేకరించనున్నారు. తిరిగి జిల్లాకు వచ్చిన తరువాత నివేదికను అందించనున్నారు.

భవన్స్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

పాలకొల్లు అర్బన్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ విద్యాభవన్స్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. విశ్రాంత పారా మెడికల్ ఆఫీసర్ వి.రాంబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ తల్లిదండ్రుల్నే కాక వారి తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలన్నారు. హెచ్‌ఎం భవానీ, ఉపాధ్యాయులు రాంబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన గ్రాండ్ పేరెంట్స్‌కు విద్యార్థులతో పాదపూజ చేయించారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యమివ్వాలి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటేష్ పేర్కొన్నారు. కడియద్ద, చినతాడేపల్లి గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున శానిటేషన్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు కవిటంలో జాతర

పోడూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కవిటంలో ఐదేళ్లకోసారి నిర్వహించే మారెమ్మ, పోలేరమ్మ వార్ల జాతర ఆదివారం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో వినోద కార్యక్రమా లు నిర్వహించేందుకు స్టేజీలు ఏర్పాటు చేశారు. విద్యుత్ కాంతులతో భారీ స్వాగత ద్వారం ఏర్పాటు చేశారు. ఆశాదుల ఘట నృత్యాలతో, తీన్‌మార్ డప్పులతో, కాళికామాత వేషధారణలతో రాత్రంతా జాతర నిర్వహించనున్నారు.

ఆధ్యాత్మికం

కుంభమేళా జలాలతో శోభాయాత్ర

భీమవరం టౌన్: కుంభమేళా పుష్కరాలు లోక శాంతిని కలిగిస్తాయని శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. భీమవరంలో వేదిక ఆధ్వర్యంలో కుంభమేళా నుంచి తెచ్చిన జలాలతో పట్టణంలో శోభా

యాత్ర నిర్వహించారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులతో శోభాయాత్రను ఆలయ కమిటీ అధ్యక్షుడు కంతేటి వెంకట్రాజు ప్రారంభించారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఆకివీడు: 36 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠించి 16 రోజులైన సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో తీగలదొడ్డి రామాలయం వద్ద ఈ భారీ విగ్రహం ప్రతిష్ఠించిన సంగతి తెలిసిందే. భుజబలపట్నం రుద్రరాజు భగవాన్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా నిర్వహించారు. నిర్వాహకుడు గేదెల అప్పారావు మాట్లాడుతూ శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

భారీ అన్నసమారాధన

గణపవరం: గణపవరం షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ముగింపు సందర్భంగా శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సాయిభక్తులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ వేగేశ్న సుబ్బరాజు, ఆధ్యాత్మికవేత్త కఠారి రంగరాజు, కార్యవర్గ సభ్యులు వేగేశ్న ప్రసాదరాజు, వేగేశ్న శ్రీనివాసరాజు, రుద్రరాజు పుల్లంరాజు పర్యవేక్షించారు.

వరాల వెంకన్నకు పూజలు

అత్తిలి: ఈడూరులో వరాల వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు విశేష అర్చనలు జరిపారు. భక్తులకు ఆలయ కమిటీ సహకారంతో అన్నదానం జరిపారు.